08ATP27_08ATP27.qxd 21-11-2025 PM 11:05 Page 1



# నేడే సత్యసాయి యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవం ..

## ముఖ్యఅతిథిగా పాల్గొననున్న ఉపరాష్ట్రపతి

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 21 ప్రభాతవార్త**


సత్యసాయి యూనివర్సిటీ ఫైల్ ఫోటో

సత్య సాయి శతజయంతి ఉత్సవాలలో భాగంగా నేడు శ్రీ సత్య సాయి డీమ్డ్ యూనివర్సిటీ 44వ స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రశాంతి నిలయంలోని పూర్ణ చంద్ర ఆడిటోరియంలో సాయంత్రం 04:00 గంటలకు నిర్వహించనున్నారు. ఈ స్నాతకోత్సవంలో ఏపీజే అబ్దుల్ కలాం గోల్డ్ మెడల్, గురుగుల రామకృష్ణారావు గోల్డ్ మెడల్, ఆర్ వి జానకి రామయ్య గోల్డ్ మెడల్, మొదలగు విశిష్ట గోల్డ్ మెడలను విద్యార్థులకు అందించనున్నారు. ఈ స్నాతకోత్సవంలో 20 బంగారు పథకాలను. 18 పీహెచ్డీ పట్టాలను, 526 డిగ్రీ పట్టాలను విద్యార్థులకు అందజేయనున్నారు. ఈ స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణ పాల్గొంటారు ఆయన మధ్యాహ్నం 03: 45 నిమిషాలకు పుట్టపర్తి విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడ నుండి 03:50 నిమిషాలకు ప్రశాంతి నిలయం లో సత్యసాయి మహా సమాధిని దర్శించుకుని, నాలుగు గంటలకు నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొని , ప్రసంగించనున్నారు .అనంతరం సాయి కుల్వంత్ సభ మండపంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

# ఘనంగా డాక్టర్ బి ఎస్ రావు స్మారక స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్

**కళ్యాణదుర్గం నవంబర్ 21 ప్రభాతవార్త**

పట్టణంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో అనంతపురం జోన్ ఏజియం సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు శ్రీ చైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బి.ఎస్.రావు స్మారక బ్రాంచ్ లెవెల్ 1 స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోఆర్డినేటర్, పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు ఆటలు చాలా ప్రాముఖ్యమని, ఆటలు విద్యార్థులకు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. డాక్టర్ బి.ఎస్.రావు విద్యార్థుల భవిష్యత్తు విద్యా లక్ష్య సాధన ప్రణాళిక కోసం చేసిన కృషిని వివరించారు. ఆయన స్ఫూర్తితో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించామన్నారు. విజేత విద్యార్థులకు గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్ బహుకరించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ తిరుమలేశ్ రెడ్డి,పాఠశాల ప్రిన్సిపాల్ ఫిలిప్ కుమార్ రెడ్డి, డీన్ తిప్పారెడ్డి, ప్రైమరీ ఇంచార్జ్ లీలావతి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ హేమలత, పి ఈ టి అశోక్ , హరి,ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గోపులాపురంలో కోటి సంతకాల సేకరణ

**కనేకల్లు నవంబర్ 21 ప్రభాతవార్త**


సంతకాల సేకరిస్తున్న పాటిల్ బ్రహ్మానంద రెడ్డి

కనేకల్ మండల పరిధిలోని గోపులాపురం గ్రామం నందు రాయదుర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త గౌరవనీయులు మెట్టు గోవిందరెడ్డి ఆదేశాల మేరకు కోటి సంతకాలు మరియు రచ్చబండ కార్యక్రమం గోపాలపురం నందు శుక్రవారం నిర్వహించారు. ప్రజల నుండి కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత ఎక్కువగా స్పందన వచ్చినది గ్రామంలో ఏంటికి వెళ్లిన ప్రజల ఆదరణ చూస్తున్నామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ పార్టీల్లో బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి వైసీపీ నాయకులు హల్లి నాగరాజు చంద్రశేఖర్ రెడ్డి పెద్దారెడ్డి మారెన్న హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్‌పై అవగాహన

**తాడిపత్రిటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త**


అవగాహన కల్పిస్తున్న బిజెపి నాయకులు

ఆత్మ నిర్భర్ భారత్ సంకల్ప అభియాన్‌పై బిజెపి నాయకులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఇంటింటికి వెళ్లి స్వదేశీ స్వభిమాన స్వావలంబన కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటా స్వదేశీ, ఇంటింటా స్వదేశీ అని తెలియజేస్తూ జాతీయ కౌన్సిల్ సభ్యులు, కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ జంగంరెడ్డి అంకాల్‌రెడ్డి 18వ వార్డు రెడ్డివారిపాలెంలోని 212 మరియు 213 పోలింగ్ బూత్ పరిధిలోని ప్రజలకు స్వదేశీ వస్తువుల వినియోగం గురించి వివరించి స్టిక్కర్లు అతికిస్తూ కరపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి పట్టణ అధ్యక్షులు చెన్నా రంగనాయకులు, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఓబిరెడ్డి, ఎం.వెంకటసుబ్బయ్య, పట్టణ ఉపాధ్యక్షురాలు భాను, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా రాష్ట్ర బిసి సెల్ జాయింట్ సెక్రెటరీగా సజ్జలదిన్నె రాజు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త**


మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం

వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ జాయింట్ సెక్రటరీగా సజ్జలదిన్నె రాజు ను నియమించారు. వైఎస్ఆర్‌సిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆశీస్సులతో సజ్జలదిన్నె రాజును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బిసి సెల్ జాయింట్ సెక్రెటరీగా నియమించడం జరిగింది. దీంతో సజ్జలదిన్నె రాజు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపి శాలువా, పూలమాలతో సత్కరించారు.

# విత్తన ఉలవలు పంపిణీ

**తనకల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని రైతుసేవా కేంద్రంలో రైతులకు 80శాతం రాయితీ పైవిత్తన ఉలవలపంపిణీ కార్యక్రమంచేపట్టారు. కావాల్సినరైతులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భారతి తెలియచేశారు. అలాగే కాంప్లెక్స్ ఎరువులు కావాల్సిన రైతులు తనకల్లు-1 రైతుసేవా కేంద్రంలో తీసుకోవాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఒ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ రెడ్డిశేఖర్‌రెడ్డి, నాగేంద్రప్రసాద్, మహిళా అధ్యక్షురాలు సరోజమ్మ, ఏఒ భారతి, విఎస్ఏ అరుణమ్మ, రైతులు పాల్గొన్నారు.


ఉలవలు పంపిణీ చేస్తున్న ఏఒ భారతి

# వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది..

**- రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత...- ప్రజల నుంచి పలు సమస్యలపై అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే - విద్యుత్ శాఖ అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే అసంతృప్తి - ప్రజల్ని పదే పదే కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవద్దన్న ఎమ్మెల్యే**


ప్రజా దర్బార్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత


ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే, కార్యక్రమానికి హాజరైన మండల స్థాయి అధికారులు, ప్రజలు.

**అనంతపురం రూరల్,నవంబర్ 21 ప్రభాతవార్త**

ప్రజల్లో వైసీపీ గ్రాఫ్ పాతాళానికి పడిపోయింది కాబట్టే, తమ గ్రాఫ్ పడిందని ప్రచారం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆమె ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రూరల్ మండలానికి సంబంధించిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇందులో ముఖ్యంగా రోడ్లు, సాగునీరు, తాగునీరు, భూ సమస్యలు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, పింఛన్లు, దారి సమస్యలపై ఆర్జీలు వచ్చాయి. ఎమ్మెల్యే సునీత ప్రతి ఒక్కరితో మాట్లాడి.. వారి సమస్యకు పరిష్కారం చూపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కొన్ని సమస్యలకు అక్కడే పరిష్కారం చూపించారు. పీఏబీఆర్ కాలువ నుంచి చియ్యేడు చెరువుకు నీరు ఇవ్వాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. కక్కలపల్లి, రాచానపల్లి, ఇంద్రజిత్ నగర్, సోమలదొడ్డి, సదాశివ కాలనీలో 600 కుటుంబాల వారికి ఇళ్ల పట్టాల మంజూరు చేయాలని సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతపురం రూరల్ ఎంఆర్ఓ కార్యాలయాన్ని గతంలో టవర్ క్లాక్ సమీపంలో ఉన్న ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. కళ్యాణదుర్గం రోడ్డు నుంచి బళ్లారి రోడ్డు మధ్యలో విద్యుత్ లైన్ లు చాలా క్రిందికి వేలాడుతున్నాయని.. దీనివల్ల స్కూల్ బస్సులకు, వాహనాలకు తగిలి ప్రమాదాలుజరుగుతున్నాయన్నారు. విద్యారణ్య నగర్ లో సుమారు 380 కుటుంబాలు నివసించే చోట ఇళ్ల పైభాగాన విద్యుత్తు లైన్లు ఉండడంతో ఇప్పటికే 15మందివరకుమరణించారన్నారు. అయితే రూరల్ మండలంలో విద్యుత్ శాఖ ఏఈ పని తీరుపై ఎమ్మెల్యే సునీత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏసమస్య చెప్పిన సరిగా స్పందించడం లేదన్నారు.ఎస్.కె.యూనివర్సిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ మినిమం స్కేల్ ఉద్యోగులకు 4వేల రూపాయలు జీతం పెంచే విషయం పై విజ్ఞప్తి చేశారు. ఐసిడిఎస్ వారి ఆధ్వర్యంలో బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, బాలలపై వేధింపులు, అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్లు వంటి కార్యక్రమాలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రజలను, రైతులను అధికారులు తమ చుట్టూ తిప్పుకోవద్దన్నారు. మండల, గ్రామస్థాయి అధికారులు చిత్తశుద్ధితో పనిచేస్తే ఎక్కువ శాతం సమస్యలు స్థానికంగానే పరిష్కారమవుతాయన్నారు. ఎక్కువ శాతం రెవెన్యూ సమస్యలున్నాయని.. వీటిపై అధికారులుదృష్టిసారించాలన్నారు. అన్నదమ్ములు, రహదారి సమస్యలు వంటి వాటి మీద గ్రామ పెద్దలు చొరవ తీసుకోవాలన్నారు. ఇళ్ల స్థలాలపై ఎక్కువగా విజ్ఞప్తులు వచ్చాయని.. ఇప్పటికే సర్వే కూడా పూర్తి చేశారని.. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ త్వరలోనే ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాల కారణంగానే కాస్త ఆలస్యమవుతోందన్నారు. ప్రతి నిత్యం తాము అధికారులకంటే ఎక్కువగా ప్రజలమధ్యఉంటున్నామన్నారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడుతెలుసుకుంటూపరిష్కరిస్తున్నామని. .గతంలో వైసీపీ నాయకులు ఏ రోజైనా ఇలా ప్రజల మధ్యకు వచ్చారా అని నిలదీశారు. వారి గ్రాఫ్ ఇప్పటికే ప్రజలు తుడిపేశారని. రానున్న రోజుల్లో ఆ పార్టీ మనుగడే కష్టమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివాకర్, యం ఆర్ ఓ మోహన్ కుమార్,యం. ఈ ఓ వెంకటస్వామి, ఏ ఈ ఓ వెంకట కుమార్, హోసింగ్ ఏ ఈ సంపత్ కుమార్, డాక్టర్ మనోజ్, వెటర్ని డాక్టర్ ఉష, ఏ ఈఓ లు బ్యాళ్ల మురళీకృష్ణ, భాగ్యశ్రీ, హోసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు నాయక్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు,మండలం కన్వీనర్ సూర్యనారాయణ, రాచన పల్లి పి ఏ సి చేర్మెన్ రఘు, క్లస్టర్ ఇంచార్జ్ మురళి,వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మాజీ మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్లూరు మండలంలోని చెరువులు నింపే భాద్యత నాది

**-రైతన్నలు ఎవ్వరూ ఆందోళన చెందకండి -అధికారులు విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోము -అధికారులు సమన్వయంతో పనిచేసి నీటిని వృధా కాకుండా చూడాలి-ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ**


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ, సుబ్బరాయసాగర్ గేట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

**పుట్లూరు, నవంబర్ 21 ప్రభాతవార్త**

పుట్లూరు మండలంలోని పుట్లూరు, కోమటికుంట్ల, గురుగుచింతలపల్లి చెరువులతో పాటు యల్లనూరు మండలంలోని బొప్పేపల్లి చెరువును కూడా నీటితో నింపే భాద్యత నాది అని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. మండలంలోని సంజీవపురం గ్రామ సమీపంలో వున్న సుబ్బరాయసాగర్‌ను ఎమ్మెల్యే సందర్శించారు. సాగర్ వద్ద గేట్లు పైకి లేవకుండా మొరాయించడంపై సంబంధిత అధికారులతో చర్చించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతన్నలు ఎవ్వరూ చెరువులకు నీరు చేరేది ఎప్పుడూ అని నిరాశ చెందాల్సిన అవసరం లేదని, తాను నీటి సరఫరా గురించి ప్రతిరోజూ అధికారులతో చర్చిస్తున్నానన్నారు. గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలు చాలా ఉన్నాయన్నారు. కనీసం గేట్లకు మరమ్మతులు కూడా చేయక పోవడంతో మనకు ఇలాంటి దుస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ప్రత్యేక నిధులు తెప్పించి కాలువల్లో పనులు చేయడం జరిగిందన్నారు. గత ఏడాది డిసెంబర్ మొదటివారంలో నీటిని విడుదల చేశామని కానీ ఈ ఏడాది నవంబర్ నెలలోనే నీటిని విడుదల చేశామన్నారు. నీటి సరఫరాలో ఎన్ని ఆటంకాలు ఎదురవుతున్నా రైతులు బాగుండాలనే సంకల్పంతో అధికారులతో అర్ధరాత్రి సమయంలో కూడా సమాచారం తెలుసుకుంటున్నామన్నారు. అధికారులు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేసి నీరు ఎక్కడా వృధా కాకుండా చూసుకోవాల్సిన భాద్యత తీసుకోవాలన్నారు. అవసరమైతే పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసుకొని నీరు సక్రమంగా చేరేలా చూడాలన్నారు. రైతుల విషయంలో ఎక్కడా రాజీ పడనన్నారు. సుబ్బరాయసాగర్ షట్టర్ గేట్ల వద్ద అంతరాయం ఏర్పడిందని వాటిని కర్ణాటక రాష్ట్రం హోస్పేట నుండి ప్రత్యేక నిపుణులను రప్పించి గేట్లు మరమ్మతులు చేయించి వీలైనంత త్వరగా తిరిగి నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎల్‌సి ఎస్ఇ సుధాకర్‌రావు, డిఇలు సూర్యనారాయణ, చంద్రశేఖర్, ఏఇలు శ్రీనివాసులు, సురేంద్ర, స్వాతి, రైతులు పాల్గొన్నారు.

# ద లోటస్ స్కూల్‌లో స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్

**తాడిపత్రిటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త**



విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేస్తున్న ఎంఇఒ నాగరాజు

తాడిపత్రి పట్టణం టైలర్స్ కాలనీలోని ద లోటస్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో శుక్రవారం స్టూడెంట్ లీడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒలు నాగరాజు, రామగోవిందరెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శివరామకృష్ణ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి అభినందించారు. నమూనాలను విద్యార్థులు తల్లిదండ్రులకు వివరించారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రవీణ, సురేష్, పాఠశాల ప్రిన్సిపాల్ టివి శిరీష, కె.స్వాతి, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన గ్రేడ్ I కార్యదర్శులు, సీనియర్ అసిస్టెంట్.



**అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త**

అనంత రూరల్ మండలంలో గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న శ్రీధర్ రావు, బాబా ఫక్రుద్దీన్, యు. హీదయ తుల్లా, మహమ్మద్ రఫీ, అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న శశికళ బాయికి జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవోలుగా రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ పదవి ఉన్నత కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి వారిని అనంతపురం జిల్లాకు జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవోలుగాకేటాయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో గా పదవోన్నతి పొందిన వారు మాట్లాడుతూ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులుగా విధులు నివసిస్తున్న తమను రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో గా పదవో ఉన్నతి కల్పించడం చాలా ఆనందంగా ఉందని మా కు పదవున్నది కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ కు, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నారు

# యల్లనూరులో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం

**యల్లనూరు, నవంబర్ 21 ప్రభాతవార్త**


స్వచ్ఛ రథంను ప్రారంభిస్తున్న ఎంపిడిఓ

యల్లనూరు మండల కేంద్రంలో ఎంపిడిఓ కరుణసాగర్ ఆధ్వర్యంలో శుక్రవారం క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ క్లీన్ అండ్ గ్రీన్ అనగా పర్యావరణాన్ని పరిశుభ్రంగా మరియు పచ్చగాఉంచడానికి వ్యర్థాల నిర్వహణ ప్లాసిక్ రహిత వాతావరణం, చెట్లపెంపకం పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వాడకం, మానవ ఆరోగ్యాన్ని కాపాడటంతోపాటు సహజవనరులు సంరక్షించడంఅన్నారు. అలాగే ఎంపిడిఓ స్వచ్ఛ రథాన్ని ప్రారంబించారు. మెయిన్ రోడ్డులో తిరుగుతూ గ్రామస్తుల ఇళ్లలో ఉండే తడి చెత్త పొడి చెత్త వేరు చేసి స్వచ్ఛ రథానికి ఇస్తే అందుకు బదులుగా సరుకులు ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ వాసుదేవరెడ్డి, ఇఒఆర్‌డి మనోహర్‌బాబు, పంచాయతీ కార్యదర్శులు సలీం. హర్షవర్ధన్‌రెడ్డి. మాబు. ప్రసన్న. సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రేడ్ 6 120 మంది కార్యదర్శులకు గ్రేడ్ 5గా పదవోన్నతి...

**అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త**

ఉమ్మడి అనంతపురం జిల్లా లో 120 మంది పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 6 నుంచి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్5గా పదోన్నతి కల్పించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్.పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో పంచాయతీ కార్యదర్శి గ్రేడ్6 నుంచి పంచాయతీ కార్యదర్శి గ్రేడ్5 గా 120 మందికి పదోన్నతి కల్పించడం జరిగింది అని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడుతెలిపారు.త్వరలోనే వీరికి పంచాయతీలు కేటాయింపు జరుగుతుందని డీపీవో తెలియజేచేశారు.

# జిఎస్‌డబ్ల్యూఎస్ డిపార్ట్మెంట్ కి మండల స్థాయి అధికారులు కేటాయింపు

**జిల్లాకి 31 మంది మండల జిఎస్‌డబ్ల్యూ ఎస్ అధికారులుగా పదోన్నతి.. డిపిఓ నాగరాజు నాయుడు.**

**అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త**

జిల్లాలోని ప్రతి మండలానికి ఒక మండల స్థాయి జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారి ఉండాలని, జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిపార్ట్మెంట్ కి పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్ లో సీనియర్ అసిస్టెంట్ మరియు పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 1 నుంచి రాష్ట్రం మొత్తం 660 మందిని జి ఎస్ డబ్ల్యూ ఎస్ మండల అధికారి గా ప్రమోషన్ కల్పించడం జరిగిందని ఇందులో భాగంగా అనంతపురం జిల్లాకి 31 మందిని మండల జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారులుగా కేటాయించడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి నాగరాజ నాయుడు తెలిపారు. అనంతపురం జిల్లాకి కేటాయించిన జి ఎస్ డబ్ల్యూ ఎస్ అధికారుల వివరాలుతెలియచేయడమైందని త్వరలోనే వీరికి మండలాల కేటాయింపు జరుగుతుందని డీపీవో తెలియజేచేశారు.

# ఉద్యాన పంటలను పరిశీలించిన ఎపిఓ జగదీష్

**గుడిబండ నవంబర్ 21 ప్రభాతవార్త**


పండ్ల మొక్కలను పరిశీలిస్తున్న ఎపిఓ

మండల పరిధిలోని ముత్తుకూరు,కొంకల్లు గ్రామ పంచాయతీలలోని కెకె పాళ్యం, వ్రాజారివల్లి గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రైతులకు మంజూరు చేసిన దానిమ్మ పండ్ల మొక్కల సాగును ఏపీఓ జగదీష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో ఉద్యాన పంటలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అలాగే మొక్కలు నాటిన రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి ఉద్యాన పంటల దిగుబడిని పెంచే విధంగా చొరవ తీసుకుని ఆర్థిక స్వావలంబన సాధించాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్లు తిరుమలగౌడ్ పవిత్ర,ఫీల్డ్ అసిస్టెంట్లు గోవిందప్ప,రమేష్, రైతులు పాల్గొన్నారు.

# లక్ష దీపోత్సవ గోడపత్రికలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్సీ


గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త**

మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హెంజేరు సిద్దేశ్వర స్వామి లక్షదిపోత్సవం మరియు పూల రథోత్సవం యొక్క గోడపత్రికలను మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి లు ఆవిష్కరించారు. డిసెంబర్ 4న పౌర్ణమి రోజున జరిగే సిద్దేశ్వర స్వామి లక్ష దీపుస్తవం మరియు పూలరథోత్సవ వేడుకలకు అన్ని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అధికారులను స్థానిక ప్రజా ప్రతినిధులకు సూచించారు ఈ సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఆలయ కమిటీ చైర్మన్ కరేగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు కుమారస్వామి, గొల్ల మారనపల్లి రామచంద్రప్ప, జయ కుమార్, పంచాయతీ టిడిపి కన్వీనర్ తిప్పజ్జ, మండల క్లస్టర్ కన్వీనర్ కృష్ణమూర్తి, ఎంపిటీసీ ఓంకార స్వామి నాయకులు మహాలింగప్ప, సిద్దేశ్వర, రంగస్వామి తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు

# డిప్యూటీ ఎంపీడీవోగా పదోన్నతి పొందిన యు.హిదయాతుల్లా.


**అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త**


యు. హిద యాతుల్లా

అనంత రూరల్ మండలం కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న యు. హీదయ తుల్లా కు జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ ఆదేశాలమేరకు పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ పదవి ఉన్నత కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసి ఆయనను అనంతపురం జిల్లాకు జిఎస్ డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎంపీడీవోగా కేటాయించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో గా పదవోన్నతి పొందిన యు.హిదయాతుల్లా మాట్లాడుతూ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శులు విధులు నివసిస్తున్న తనను రాష్ట్ర ప్రభుత్వం, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ ఆదేశాల మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ జి ఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో గా పదవో ఉన్నతి కల్పించడం చాలా ఆనందంగా ఉందని నాకు పదవున్నది కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, పంచాయతీరాజ్ శాఖ మినిస్టర్ కు, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కు ధన్యవాదాలు తెలియజేయడం జరుగుతుందన్నారు.

# మాజీ మంత్రి శైలజ నాథ్ తల్లి గంగమ్మ మృతదేహానికి నివాళులర్పించిన నాయకులు

**అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త**


మాజీ మంత్రి శైలజానాథ్ తల్లి గంగమ్మ మృతి దేహానికి నివాళులర్పిస్తున్న నాయకులు.

మాజీ మంత్రి పీసీసీ మాజీ అధ్యక్షులు వైస్సార్సీపీ పి ఏ సి మెంబెర్ సింగనమల నియోజకవర్గం సమన్వయకర్త సాకె శైలజనాథ్ మాతృమూర్తి గంగమ్మ స్వర్గస్తులైనరాని తెలిసిన వెంటనే జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు అనంతపురం సమన్వయకర్త మాజీ ఎంపీ మాజీ ఏమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య రాయదుర్గం సింగనమల పరిశీలకులు యల్ యమ్ మోహన్ రెడ్డి, నగర డిప్యూటీ మేయర్ వాసంతి ఎస్ సి సెల్ రాష్ట్ర నాయకులు శామలూరు రాజగోపాల్, శ్రీరామి రెడ్డి అనేకమంది వైస్సార్సీపీ నాయకులు నివాళులు అర్పించారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు వై మధుసూదనరెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దాదా గాంధీ నివాళులు అర్పించినారు.

# రుద్రంపేటలో ఉద్యమంలో కోటి సంతకాల సేకరణ.

**అనంతపురం రూరల్, నవంబర్ 21 ప్రభాతవార్త:**


కోటి సంతకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్ మండలం రుద్రంపేట పంచాయతీ పంతుల కాలనీ నందు వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీటీసీ మహబూబ్ బీ ఆధ్వర్యంలో కోటి సంతకాల కార్యక్రమం ఉద్యమంలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు, వైయస్సార్సీపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రటరీ ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి, వార్డు మెంబర్ సుభద్రమ్మ, షేక్ షా వలి, , వెంకట్రాముడు, షాషావలి, కాజా,అక్కమ్మ, జయమ్మ,, ఆరిఫా, సిమ్మి, నాగమణి, పాల్గొన్నారు.

# వార్డులో పర్యటించిన టిడిపి కౌన్సిలర్లు

**తాడిపత్రిటౌన్, నవంబర్ 21 ప్రభాతవార్త**

పట్టణంలోని 36వవార్డులో శుక్రవారం టిడిపిమున్సిపల్ కౌన్సిలర్లు పర్యటించారు. ఎమ్మెల్యేజె.సిఅశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్‌జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు కౌన్సిలర్లు 36వ వార్డు గాంధీనగర్, గుజిరీ సందు, లలితాదేవి గుడి వీధుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలో సమస్యలను పరిష్కరిస్తామని వారు ప్రజలకు తెలియచేశారు.


వార్డులో పర్యటిస్తున్న కౌన్సిలర్లు

## ఘనంగా మత్స్యకారుల దినోత్సవం

రామగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త


కేక్ కట్ చేస్తున్న మత్స్యకారులు

మండలంలోని పేరూరు గ్రామంలో మత్స్యకారులు శుక్రవారం ప్రపంచ మత్స్య కారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మత్స్యకారులందరూ కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం మరింత సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు. మత్స్యకారులను గుర్తించి వారి జీవనోపాదులను పెంపొందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాల ఘర్షణ.. 13 మందిపై కేసు నమోదు

రామగిరి, నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని పేరూరు గ్రామంలో ఇరు వర్గాల మధ్య గురువారం రాత్రి గొడవ జరిగింది. దీనిపై ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ముత్యాలప్ప (యజమానప్ప) కుటుంబ సభ్యులు ఏడుగురిపై అదే విధంగా రాజన్న కుటుంబ సభ్యులు ఆరుగురిపై కేసులు నమోదు చేశారు. ఇరు వర్గీయులు బంధువులు కావడం భూ సమస్యపై గొడవ పడి తలలకు గాయాలై రక్తగాయాలు కావడంతో పోలీసులు కేసు నమోదు చేశారు.

## టింబక్టు కలెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో రైతులు పండించిన ధాన్యం మార్పిడి కోసం కల్లం ఏర్పాటు

చెన్నేకొత్తపల్లి, నవంబర్ 21 ప్రభాతవార్త


పూజా కార్యక్రమాలు చేసి ధాన్యం నూర్పిడి ప్రదేశాన్ని ప్రారంభిస్తున్న సంస్థ వ్యవస్థాపకులు బబ్లు గంగోలి

టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో రైతులు పండించిన ధాన్యాన్ని నూర్పిడి చేనుకోవడానికి ధాన్యాన్ని ఆరబెట్టు కోవడానికి సంస్థ సొంత నిధులతో చెన్నేకొత్తపల్లి మండల పరిధిలోని పుల్లేటిపల్లి గ్రామంలో కల్లం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు బబ్లు గంగోలి మాట్లాడుతూ..పులేటిపల్లి గ్రామంలో రైతులు ఎక్కువగా వరి, రాగి, వంటి ధాన్యాల పంటలు ఎక్కువగా సాగు చేయడం వలన పండిన ధాన్యాన్ని నూర్పిడి చేసుకోవడానికి వీలైనంత స్థలము లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. అందువలన రైతులు పండించిన ధాన్యాన్ని నూర్పిడి చేసుకోవడానికి వాటిని ఆరబెట్టుకోవడానికి అనువుగా ఉండటం కోసం కల్లం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ మేనేజర్స్, గ్రామ సర్పంచ్, ధరణి పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త


విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకుంటున్న ఏడిసి


విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

అగళి బాలుర వసతి గృహాన్ని (అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ గంగాధర్‌తో పాటు ఎంఈఒ కృష్ణమూర్తి రాజు ఆకస్మికంగా తనిఖీ చేయడంతో పాటు వార్డెన్ సికింద ర్‌బాషాను వివరాలను అడిగి తెలుసుకున్నా రు. విద్యార్థుల హాజరు శాతంతోపాటు భోజన నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఎంఈఒ విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా 10వ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తెలియజేయడంతో దానిని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు దుప్పట్లను పంపిణీ చేశారు.

## నేడు ఉపాధిహామీ జాబ్ కార్డుల తొలగింపుపై గ్రామసభలు

అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త


ఎంపీడీవో రామారావు

మండలంలోని జాతీయ ఉపాధిహామీ పథకం శ్రామికుల ,ఈకేవైసీ లో భాగంగా మరియు వివిధ కారణాలతో తొలగించ బడిన జాబ్ కార్డులకు సంబంధించి శనివారం మండలంలోనిఅన్ని గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామసభలను నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. ముఖ్యంగా తొలగించబడిన జాబ్ కార్డుల వివరాలను గ్రామసభలో చర్చించి గ్రామసభ తీర్మానాలను తీసుకోవాల్సిందిగా ఉన్నతాధికారులు ఆదేశించడంతో గ్రామపంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి విశ్వేశ్వర ఆరాధ్య పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక


పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రధానోపాధ్యాయుడు, పిడి

వజ్రకరు నవంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోనిచిన్న హోతురు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధాన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి, పిడి ప్రభాకర్ తెలిపారు. అండర్14 , 17 బాల బాలికల విభాగం లో మండల, డివిజనల్, జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభను చాటి మొదటి స్థానం సాధించారు. ఎస్ జి ఎఫ్ గేమ్స్ లో భాగంగా అనకాపల్లి లో జరిగే అండర్14 ఖోఖో పోటీలలోఅనిత, వీణ, మనీషా, తిరుమలేశ్, గంగాధర్, మురారి, సుదీప, సుమిత్రలు, కాకినాడ లో జరిగే అండర్17 ఖో ఖోపోటీలలో చరణ్, విజయనగరం లో జరిగే పోటీలలో భార్గవి లు పాల్గొననున్నారు. కర్నూలు లో జరిగే రగ్బీ పోటీలకు శ్రీ చరణ్ , వైష్ణవి లు ఎంపిక అయ్యారు. వీరిని పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామస్థులు, అభినందించారు.

## బాలికల వసతి గృహాల రోడ్డులో వీధి దీపాలు కరువు

**భయాందోళనలో బాలికలు బాలికల పట్ల జాలి చూపండి ప్రభు!**

అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త


చీకటిమయమైన దృశ్యం

అమరాపురం మరియు హలుకూరు గ్రామాల మధ్య ప్రభుత్వ కస్తూరిబా గాంధీ పాఠశాల, ఏపీ ఆదర్శ పాఠశాలల వసతి గృహాలు ఉన్నాయి. అయితే బాలికల వసతి గృహాలకుఅమరాపురం ,మడకశిర ప్రధాన రహదారి నుండి గురుకుల పాఠశాలలకు వెళ్లే దారి వెంబడి విద్యుత్ స్తంభాలు ఉన్నా కూడా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయకపోవడం ద్వారా బాలికలు రాత్రి వేళల్లో భయాందోళనకు గురి అయ్యే పరిస్థితి నెలకొన్నదని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పాఠశాలల సమీపంలో మధ్యాహ్నం పొలంలో పనిచేసుకుంటున్న మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు లాక్కొని వెళ్లిన సంఘటన గత నెల రోజుల క్రితం జరిగినట్లు అప్పటినుండి బాలికలు రాత్రి వేళలో భయాందోళన వ్యక్తం చేసే పరిస్థితి నెలకొన్నది.ముఖ్యంగా ఇటు అమరాపురమునకు ,అటు హలుకూరుకు మధ్యలో ఉన్న కేజీబీవీ పాఠశాల యందు ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 300 మంది దాకా బాలికలు చదువుతున్నారు. అదేవిధంగా ఆదర్శ పాఠశాలకు ప్రభుత్వం బాలికల వసతి గృహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు దాదాపు 100 మంది బాలికలు వసతి గృహంలో ఉన్నారు. అయితేరాత్రి వేళల్లో మహిళ టీచర్లు, మరియు మహిళ వాచ్ మెన్ లు విద్యార్థులకు భద్రత కల్పిస్తున్నారు. అయితే రాత్రి వేళల్లో వీధి దీపాలు రోడ్డు వెంబడి ఏర్పాటు చేయని కారణంగా ఈ ప్రాంతంలో ఎవరు వస్తారు ఎవరు పోతారో గమనించలేని పరిస్థితి వాచ్ మెన్ లలో నెలకున్నది. బాలికల భద్రత కోసం ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఈ ప్రాంతంలో విద్యుత్ దీపాలు వేసి రాత్రి వేళల్లో చీకటి మయంగా ఉండే రోడ్డును వెలుగు మహిమ మార్చి ఆదుకోవాలని బాలికల తల్లిదండ్రులు కోరుతున్నారు. దీనిపై అనేకసార్లు ప్రజాప్రతినిధులకు అధికారులకు విన్నవించిన ఫలితం లేకపోయింది.

## నేడు గ్రామ సచివాలయాలలో గ్రామసభలు

గుమ్మఘట్ట నవంబర్ 21 ప్రభాతవార్త


ఎంపిడిఓ జయరాములు

మండల పరిధిలోని అన్ని గ్రామాల గ్రామ సచివాలయాలలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో నేడు గ్రామసభలు నిర్వహి స్తున్నామని ఎంపీడీవో జయరాములు పత్రిక ప్రకటన విడుదల చేశారు పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో భాగముగా ఉపాధి శ్రామికులకు ఈ కేవైసీ చేయుట అదేవిధంగా శాశ్వతముగా ఊరు వదిలి వెళ్లినవారు మరియు మరణించిన వారు మరియు ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్న వారిని జాబ్ కార్డ్ నుంచి తొలగించుట కొరకు కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ప్రతి గ్రామ పంచాయతీలో ఉపాధి హామీ జాబ్ కార్డుల వారికి ఈ కేవైసీ 80 శాతం వరకు పూర్తి చేయడము అయినది మిగిలిన 20 శాతం మాత్రమే మిగిలి ఉన్నది అందునుబట్టి గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపిడిఓ జయరాములు పేర్కొన్నారు

## హరిత రాయబారులకు శిక్షణ

వజ్రకరు నవంబర్ 21 ప్రభాతవార్త


చెత్తను తొలగిస్తున్న అధికారులు

మండల వ్యాప్తంగా గ్రామపంచాయతీలో పని చేస్తున్న హరిత రాయబారులకు చెత్త సేకరణ పై శుక్రవారం మండల కేంద్రంలో ఎంపీడీవో శివాజీ రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో దామోదర్ రెడ్డిల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు స్థానిక వీధులలో పర్యటించి చెత్తను సేకరిస్తూ హరిత రాయబారులకు చెత్త సేకరణ పై క్షేత్రస్థాయి శిక్షణతో పాటు, ప్రజలకు అవగాహన కల్పించారు. 12 గంటల వరకు శ్రీ శక్తి భవన్లో చెత్త సేకరణ సంబంధించి వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు. స్వచ్ఛ రథం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు, పరిశుద్ధ కార్మికులు, హరిత రాయబారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటోరియంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసాం-కియా ప్రతినిధులు

సోమందేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త


ఆడిటోరియం పరిశీలిస్తున్న కియా ప్రతినిధులు

స్థానిక జెడ్పి హై స్కూల్ పాఠశాల సంబంధించి ఆడిటోరియంలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేశామని కియా ప్రతినిధులు తెలియజేశారు శుక్రవారం డివి ఆంజనేయులు, చా కర్లపల్లి శ్రీరాములు, పాఠశాలను సందర్శించడమైనది పాఠశాల యందు నిర్మించినటువంటి ఆడిటోరియం ను ఈరోజు విద్యార్థుల కోసం వినియోగించుటకు ఆడిటోరియంలో కియా ప్రతినిధులతో సందర్శించి ఇప్పటినుండి విద్యార్థులకు ఆడిటోరియం అందుబాటులో వచ్చే విధంగా కృషి చేయడం జరిగిందన్నారు వారికి మండల విద్యాశాఖ తరపున ప్రత్యేకమైనటువంటి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎంఈఓ ఆంజనేయులు నాయక్ పాఠశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## నేడు పనులు గుర్తింపునకు గ్రామసభ

రొళ్ల నవంబర్21 ప్రభాతవార్త:


ఏపీవో ఓబుళప్ప

మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరంకు చేపట్టబోయే పనులకు సంబంధించి ఆమోదం కోసం నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీవో ఓబుళప్ప తెలిపారు.ఉపాధి హామీ పథకం నిధులతో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పనులపై చర్చించనున్నట్లు చెప్పారు.నేడు చేపట్టబోయే గ్రామ సభకు స్థానిక అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. అలాగే జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు హాజరై ఈ కేవైసీ చేయించుకోవాలని పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రజా వేదిక ముఖ్య ఉద్దేశం

**ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.**

మడకశిర టౌన్ నవంబర్ 21 ప్రభాతవార్త


ప్రజల నుండి సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే , గుండుమల తిప్పేస్వామి.

ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రజా వేదిక ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలు తెలిపారు. శుక్రవారం మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి పాల్గొని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజల నుండి అర్జీలను సేకరించారు. మడకశిర నియోజకవర్గం లో ఉన్న వివిధ సమస్యల నుండి వచ్చిన ప్రజలచే అర్జీలను స్వీకరించడం జరిగింది. రైతులు భూసమస్యలపట్ల వన్‌బి, అడంగల్ , పట్టాదారు పాసుపుస్తకం, ప్రభుత్వఇల్లు, ఆసుపత్రి బిల్లులు, వంటి సమస్యలకు ప్రజలు అర్జీలు రూపంగా ఇవ్వడం జరిగింది, దాదాపు 87 వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులతో చర్చించి త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి అన్ని మండల కన్వీనర్లు సింగల్ విండో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కౌన్సిలర్లు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు భోజన వసతి


భోజన వసతి కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు

పరిగి నవంబర్ 21(ప్రభాత వార్త):

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు నిర్వహించే ఉచిత హెల్త్ చెకప్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 50మంది గర్భిణీ స్త్రీలు ఇతరులు 20మంది కి దివ్య ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత , హైకోర్టు అడ్వకేట్ మరియు బిజెపి నాయకులు పరిగి వేణుగోపాల్ రావు భోజన వసతి కార్యక్రమాన్ని నిర్వహించారు. 2018 సంవత్సరం నుండి తన కూతురు దివ్య పేరున దివ్య ఎడుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్టు స్థాపించి భోజనాలు కల్పించామని ఈ కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని అలాగే, ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ల బృందం మరియు వేణుగోపాల్ రావు, మరియు తన సిబ్బంది పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి ఆరుగురు విద్యార్థులు ఎంపిక..

కొత్తచెరువు నవంబర్ 21 ప్రభాతవార్త.

శ్రీ సత్య సాయి జిల్లా నుంచి మాక్ అసెంబ్లీకి నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఆరుగురు విద్యార్థులు ను ఎంపిక చేసినట్లు డి ఈ ఓ జి .కృష్ణప్ప తెలిపారు పుట్టపర్తి నియోజకవర్గం నుంచి జి నిషిత ( తలమర్ల జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ విద్యార్థి ,) ధర్మవరం నియోజకవర్గం నుంచి పి. యశ్వంత్ (బి ఎస్ ఆర్ మున్సిపల్ హై స్కూల్ సంజయ్ నగర్), కదిరి ఎం లిఖిత్ రెడ్డి (జడ్.పి.హెచ్.ఎస్ గూటి బయలు), పెనుకొండ కె. జయ య వర్ధన్ జడ్.పి.హెచ్.ఎస్ కొగిర) , హిందూపురం సి మేఘన ( జడ్పీహెచ్ఎస్ పు లమతి) మడకశిర పి సంధ్య(జడ్పీహెచ్ఎస్ రాయపురం) ఎంపికయ్యారు , మాక్ అసెంబ్లీకి ఎంపికైన విద్యార్థులు ఈనెల23 విజయవాడకు వెళ్ళనున్నారు. అక్కడ 24, 25 తేదీలలో శాసనసభలో మా క్ అసెంబ్లీకి శిక్షణ ఇవ్వనున్నట్లు డిఇఒ తెలపారు.

## ఘనంగా సి.వి రామన్ వర్ధంతి వేడుకలు

గుత్తి, నవంబర్ 21 ప్రభాతవార్త


రామన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణంలో శుక్రవారం రాష్ట్ర పెన్షనర్ల కార్యాలయం లో నోబెల్ గ్రహీత సర్ సి.వి.రామన్ 55వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన 18 సంవత్సరాల నుండి తన పరిశోధన సంబంధించి వ్యాసాలు లండన్ మ్యాగ్‌జైన్‌లో ప్రచురితమయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు అబూబకర్, కోశాధికారి కుళ్లాయిబాబు, ఉపాధ్యక్షులు షెక్షావలి, స్వర్ణాంబ, రామమోహన్, నారాయణరెడ్డి, గోవిందప్ప, లక్ష్మీనారాయణరెడ్డి, శామ్యూల్, చెన్నారెడ్డి, పాల్గొన్నారు.

## క్విజ్ పోటీల గోడపత్రికలు విడుదల

గుంతకల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త


గోడపత్రికలు విడుదల చేస్తున్న దృశ్యం

డిసెంబర్ 14న పట్టణంలోని శంకరానంద జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న క్విజ్ పోటీలకు సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం మండల విద్యాధికారులు మస్తాన్ రావు, సుబ్బరాయుడు విడుదలచేశారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ ఏపీజేఅబ్దుల్‌కలాం క్విజ్ కాంపిటీషన్‌ను గుంతకల్లు మొదటి మున్సిపల్ చైర్మన్ దావూద్‌సాహెబ్ జ్ఞాపకార్థంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పోటీలకు అర్హులన్నారు. ప్రతి పాఠశాల నుంచి మూడు టీములు చొప్పున ప్రతి టీంకు ఇద్దరు చొప్పున పాల్గొనాల్సి ఉంటుందన్నారు. ప్రతిభ కనబరిచిన 6టీములను ఎంపికచేసి బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. మొదటి బహుమతి 10 వేలు, 2వ బహుమతి 5వేలు, మూడవబహుమతి 3వేలుచొప్పున అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అబిద్ స్కాన్ సెంటర్ డాక్టర్ అర్షద్, న్యాయవాది రమేష్, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సురేంద్రబాబు, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## బోరుకు మరమ్మతులు చేయించడంపై హర్షం

గుంతకల్లు, నవంబర్ 21 ప్రభాతవార్త


బోరులో నీరు వస్తున్న దృశ్యం

పట్టణంలోని మోదీనాబాద్ నాయిబ్రాహ్మణ కాలనీలోని బోరుకు మున్సిపల్ చైర్‌పర్సన్ భవాని మరమ్మతులు చేయించడం పట్ల క్షవర వృత్తిదారుల సంఘం పట్టణ అధ్యక్షులు బెళగంటి లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా నిరుపయోగంగా ఉన్న బోరు విషయాన్ని చైర్‌పర్సన్ దృష్టికి తీసికెళ్లగా స్పందించి మరమ్మతులు చేయించి కాలనీ ప్రజల దాహార్తి తీర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లండి

**పార్టీ క్లస్టర్ ఇంచార్జిలతో మంత్రి సవిత సమావేశం**

పెనుకొండ నవంబర్ 21 (ప్రభాత వార్త)

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వాటి ప్రయోజనాలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సవిత పార్టీ క్లస్టర్ ఇంచార్జిలకు సూచించారు. శుక్రవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పార్టీ క్లస్టర్ ఇన్చార్జితో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడం ప్రతి నాయకుడి, కార్యకర్త బాధ్యత అనీ, ప్రజలకు వాటి ప్రయోజనాలు సమగ్రంగా అందుతున్నాయా లేదో క్షుణ్ణంగా పరిశీలించాలని,అమలు ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలనీ తెలిపారు. సోషల్ మీడియా వేదికగా వైసీపీ పార్టీ చేసే తప్పుడు ప్రచారాలను నిరంతరం తిప్పికొట్టడం ముఖ్యమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లె నుంచి అసెంబ్లీ కేంద్రం వరకు ప్రక్షాళన పై చర్చ.....

**- మంగళగిరి జనసేన పార్టీ ఆఫీసులో పాల్గొన్న గోరంట్ల జనసైనికులు.**


మంగళగిరి మీటింగ్ లో పాల్గొన్న నాయకులు.

గోరంట్ల నవంబర్ 21 ప్రభాతవార్త

జనసేన పార్టీ నాయకులను మంగళగిరి పార్టీ ఆఫీసుకు పిలిపించి గ్రామస్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ ప్రక్షాళన కొరకై చర్చించడం జరిగింది అలాగే ఎన్డీఏ ప్రభుత్వం నుంచి జనసేన పార్టీ నాయకులకు పెనుకొండ నియోజకవర్గంలో ఏ విధంగా సహాయ సహకారాలు అందుతున్నాయి అని పార్టీ నాయకులు నుంచి వివరాలు తెలుసుకోవడం జరిగింది,అలాగే భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు పోవాలని సుదీర్ఘ చర్చ జరగడం జరిగింది, ఈ మీటింగ్ లో జిల్లా కార్యదర్శి సురేష్, నియోజకవర్గం నాయకులు గొల్ల అనిల్ కుమార్, పరిగి కన్వీనర్ సురేష్,సోమందేపల్లి కన్వీనర్ జబి,పెనుగొండ పట్టణ అధ్యక్షుడు లోకేష్,నాయకులు.. దేవులచెరువు రమేష్, జుబేర్, రాజు, వీరమహిళ శ్రీదేవి మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీసీఆర్ కార్డులున్న కౌలు రైతులకు పంట రుణాలు అందించండి

**- ఎల్‌డీఎంకు విన్నవించిన కౌలు రైతు సంఘం నాయకులు**


ఎల్‌డీఎంకు వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త

దేవాలయాల భూములను సాగు చేస్తున్న, సీసీఆర్ కార్డులున్న కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించాలని కోరుతూ ఎల్‌డీఎంకు కౌలు రైతు సంఘం వినతిపత్రం అందించింది. జిల్లా కేంద్రం అనంతపురంలో ఎల్‌డీఎంను కలసిన కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రంగారెడ్డి, బాలరంగయ్య, నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేశులు పలు సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో దేవాలయాల భూములను సాగుచేస్తున్న కౌలు రైతులు వందలాది మంది ఉన్నారని వారికి 2 లక్షల రూపాయలు పంట రుణంను ఎలాంటి షరతులు లేకుండా అందించాలని కోరారు. కౌలు రైతులు పంట పెట్టుబడి కోసం ప్రైవేటు వ్యక్తుల నుండి అధిక వడ్డీలకు అప్పులు తీసుకొని వేలాది రూపాయలు కౌలు చెల్లిస్తూ నష్టపోతున్నారన్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశాల్లో కౌలు రైతులకు రుణాలు అందించే అంశం గూర్చి చర్చిస్తున్నా రుణాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. అనేక మంది కౌలు రైతులు రుణ భారంతో ఆత్మహత్యలు చేసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు రామాంజినేయులు, పొట్టిపాడు రామాంజినేయులు, మన్నీల, రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో విస్తృత తనిఖీలు

**- మూడు దుకాణాల్లో రూ.9.87 లక్షల విలువైన ఎరువుల అమ్మకాలు నిలిపివేత**

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త


ఫెర్టిలైజర్స్ దుకాణంలో రికార్డులు తనిఖీ చేస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలోని ఎరువులు, పురుగుల మందుల దుకాణాల్లో వ్యవసాయశాఖ ప్రత్యేక స్క్వాడ్ శుక్రవారం తనిఖీలు నిర్వహించింది. స్క్వాడ్ బృందం అధికారి, కళ్యాణదుర్గం ఏడీఏ ఎన్.పి. ఎల్లప్ప పలు దుకాణాల్లో రికార్డులు, ఎరువులు, పురుగుల మందులు, విత్తన నిలువలు, ధరల పట్టికలు, నాణ్యతను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు జరుపుతున్నారని సాయి ఆగ్రో ఏజెన్సీస్‌లో 5,93,900 రూపాయలు, లక్ష్మి వెంకటేశ్వర ఏజెన్సీస్‌లో 2,80,300 రూపాయలు, మహాలక్ష్మి ఫెర్టిలైజర్స్‌లో 1,28,810 రూపాయలు విలువైన ఎరువుల అమ్మవాలను నిలిపివేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా స్క్వాడ్ అధికారి ఎన్.పి.ఎల్లప్ప విలేఖరులతో మాట్లాడుతూ వ్యవసాయశాఖ కమీషనర్, మంత్రి ఆదేశాల మేరకు స్పెషల్ ఇన్‌స్పెక్షన్ స్క్వాడ్‌లు ఏర్పాటుకాగా ఈనెల 16వ తేదీ నుండి 30 తేదీ వరకు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయన్నారు. రబీ పంట కాలంలో రైతులకు ఎరువులు, పురుగుల మందులు, విత్తనాల కొరత రాకుండా చూడటంలో భాగంగా తనిఖీలు కొనసాగుతున్నాయన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు ఎంఆర్‌పీ ధరలకే అందుబాటులో ఉండేలా చూస్తున్నామన్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు మండలాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని ఎరువులు పక్కదారి పట్టకుండా చూస్తున్నామన్నారు. ఎవరైనా లైసెన్సు లేకుండా ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు అమ్మినా, కాలం చెల్లిన వాటిని రైతులను విక్రయించినా చీటింగ్, 6ఏ కేసులను నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఈ తనిఖీల్లో ఉరవకొండ, విడపనకల్లు మండలాల వ్యవసాయాధికారులు బి.రామకృష్ణుడు, ఎం.పెన్నయ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కస్తూరిబాయి గురుకుల పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



వాటర్ ప్లాంట్ ను ప్రారంభిస్తున్న దృశ్యం

రొళ్ల నవంబర్21 ప్రభాతవార్త: మండలంలోని ఆవి నకుంట సమీపంలోని కస్తూరిబాయి బాలికల కస్తూరిబాయి పాఠశాల లో మినరల్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం ప్రారంభించారు. ఇటీవల ముత్తూట్ ఫైనాన్స్ సమస్త సహాయంతో సాహితి గగన్ మహల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3.40 వ్యయంతో 1000 లీటర్ల సామర్థ్యం గల ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆర్.బి.ఐ మాజీ రీజనల్ డైరెక్టర్ స్వామి, ట్రస్ట్ అధ్యక్షులు ప్రతాపరెడ్డి, స్థానిక ఎంఈఓ శ్రీధర్ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్లాంట్ ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ మోనోవర్ధన్ మాట్లాడుతూ..పాఠశాలలో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. పేద విద్యార్థుల వారి దాహార్తిని తీర్చేవిధంగా మినరల్ ప్లాంట్ ఏర్పాటుచేయడం అభినందనీయమని కొనియాడారు.

# ఘనంగా శ్రీకాల్వేరంగనాథ స్వామి ఊరేగింపు

రొళ్ల నవంబర్ 21 ప్రభాతవార్త:



స్వామి వారిని పల్లకిపై ఊరేగింపుగా తీసుకు వెళుతున్న దృశ్యం

మండలంలోని కాల్వేపల్లి గ్రామంలో వెలసిన శ్రీ కాల్వే రంగనాథస్వామిను శుక్రవారం గ్రామస్తులు ఊరేగింపు చేపట్టి వీడ్కోలు పలికారు. కాల్వేపల్లి నుంచి సమీపంలోనీ హెచ్ టి హళ్ళి గ్రామంకు స్వామికి వీడ్కోలు పలికారు. హెచ్ టి హళ్లి ఈ గ్రామస్తులు ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా స్వామివారిని వారి గ్రామంలోకి ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా కాల్వేపల్లి నుంచి హెచ్ టి హళ్లి వరకు స్వామివారిని పల్లకిపై ప్రత్యేక పూల అలంకరణ చేసి ఊరేగింపుగా తీసుకువెళ్లారు. రాత్రి స్వామి వారినీ గ్రామంలో ప్రతిష్ఠించి అనంతరం పూరవిధుల గూడా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రీరంగప్ప, తిమ్మప్ప, బండి రమేష్, రంగప్ప, రంగనాథ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఈద్గా అభివృద్ధికి కృషి చేయండి

## మంత్రిని కోరిన ముస్లిం మైనార్టీ నాయకులు



మంత్రి కవితమ్మకు వినతి పత్రాన్ని అందిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు

సోమందేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త

నియోజకవర్గం లోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవితమ్మ ని మర్యాదపూర్వకంగా ముస్లిం మైనారిటీ నాయకులు కలిశారు ఈ సందర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలో ఉన్న ఈద్గా కు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు కేటాయించి ఈద్గా అభివృద్ధికి కృషి చేయండి అంటూ మంత్రి సవితమ్మ ను కోరారు .వారి సమస్యలను విని తప్పకుండా ఈ సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు ఈ సమావేశంలో ఎల్ఐసి మమ్మద్, మేస్త్రి నజీర్, మేస్త్రి అక్రమ్, టిడిపి సీనియర్ నాయకులు ఆన్సర్, బంగారు షాప్ శేష, కబాబ్ ఫక్రుద్దీన్, వాజిద్, ఆజాద్, అక్రమ్, నూర్ భాషా ఉన్నారు.

# ఎరడికేర లో రైతులకు యూరియా పంపిణీ



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం నవంబర్ 21 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం ఏరాడీకేరా గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు కూటమి ప్రభుత్వం రైతులు యూరియా లేక ఇబ్బంది పడుతున్నారు అన్న ఉద్దేశంతో ఆర్.బి.కెల ద్వారా ఒక్కో రైతుకు రెండు బస్తాలు యూరియా ను రైతులకు కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి రైతులకు యూరియా అందించారు.

# ప్రత్యేక బడి బస్సు ఏర్పాటుచేసి కళాశాలల సమయానికి నడపాలి

## - ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్ ముందు విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ రాస్తారోకో

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై బైటాయించి రాస్తారోకో నిర్వహిస్తున్న విద్యార్థుల దృశ్యం

ఉరవకొండ ఆర్టీసీ డిపో నుండి పాల్తూరు గోవింద వాడ, బల్లన్నగుడ్డం గ్రామాలకు ప్రత్యేక బడి బస్సును ఏర్పాటు చేసి కళాశాలల సమయానికి అనుగుణంగా నడపాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ శుక్రవారం ఉదయం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ముందు ప్రధాన రహదారిపై విద్యార్థులతో బైటాయించి ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం.హరూన్ రషీద్ మాట్లాడుతూ ప్రస్తుతం సదరు రూట్లో ఉన్న బస్సు కిక్కిరిసి ప్రయాణీకులతో రాకపోకలు సాగిస్తోందని విద్యార్థులు కనీసం నిలబడటానికి కూడా చోటు ఉండటంలేదని దీంతో ప్రమాదమని తెలిసినా ఫుట్ బోర్డుపై నిలబడి ప్రాణాలు అరచేత పట్టుకొని రాకపోకలు సాగిస్తున్నారన్నారు. విద్యార్థులకు కళాశాలలకు సరైన సమయానికి చేరుకోలేక పాఠాల్లో వెనకబడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు రూట్లో ప్రత్యేక బడి బస్సు నడపాలని ఇదివరకే అనేక



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం.హరూన్ రషీద్

మార్లు ఆర్టీసీ డిపో మేనేజర్కు విన్నవించినా స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం విడనాడి ప్రత్యేక బడి బస్సును ఏర్పాటుచేసి కళాశాలల సమయానికి అనుగుణంగా నడపాలని లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు కిరణ్కుమార్, నరేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ను కలసిన టీడీపీ నాయకులు

## - మంత్రి దృష్టికి వివిధ గ్రామాల్లోని సమస్యలు



రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రితో నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ను శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కలిసారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు వివిధ గ్రామాల్లో నెలకొనివున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రేగటి నాగరాజు, మోపిడి జంగడి గోవిందు, బి.సి.మారెన్న, ఎం.ఎర్రిస్వామినాయుడు, చాబాల ఎర్రిస్వామి, పాల్తూరు మారయ్య, కాలువ మారయ్య, గడేకల్లు శీనా తదితరులు పాల్గొన్నారు.

# దర్గా హొన్నూరుకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయండి

## - ఆర్టీసీ డిపో అధికారులకు విన్నవించిన ఏఐఎస్ఎఫ్ నాయకులు



డిపో అధికారికు వినతిపత్రం అందిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త

ఉరవకొండ ఆర్టీసీ డిపో నుండి దర్గా హొన్నూరుకు కళాశాల విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు శుక్రవారం ఆర్టీసీ డిపో అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ కోశాధికారి రాజు మాట్లాడుతూ దర్గాహొన్నూరు, గోవిందవాడ, కలవెల్లితిప్ప, పాల్తూరు తదితర గ్రామాల నుండి విద్యార్థులు అనేకమంది నిత్యం ఉరవకొండకు వస్తుంటారని అయితే వారికి బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రూట్ బస్సులో ప్రయాణీకుల సంఖ్య అధికంగా ఉంటుండటంతో విద్యార్థులు కళాశాలలకు చేరుకోలేక అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. ఈ విషయాన్ని సమాఖ్య జిల్లా నాయకులు చందు ఆర్టీసీ జోనల్ ఛైర్మెన్ పూల నాగరాజు దృష్టికి తీసుకెళ్లగా వారం రోజుల్లో సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సమాఖ్య నాయకులు లాలుస్వామి, రఘు, మన్సూర్వలి, సిద్ధిక్ పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ప్రమాదంలో ముగ్గురు కూలీలకు గాయాలు

బ్రహ్మసముద్రం నవంబర్ 21 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామానికి చెందిన 19 మంది కూలీలు చెలిమేపల్లి గ్రామానికి చెందిన రైతు పొలంలో కూలికి వెళ్లిన రైతులు ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో పనిచేస్తున్న కూలీల పైన ట్రాక్టర్ రివర్స్ వెళ్లడంతో ముగ్గురు కూలీలు గాయాల పాలయ్యారు అందులో ఒకరు స్వల్ప గాయాలతో బయటపడగా ఇద్దరు కూలీలు తిప్పమ్మ అనసూయ తీరమైన గాయాల పాలయ్యారు వెంటనే అనంతపురం సవేరా హాస్పిటల్ లకు తీసుకెళ్లగా అనసూయ పరిస్థితి విషమంగా ఉందని తెలియజేసినట్టు సమాచారం వివరాలు తెలియాల్సి ఉంది.

# కొత్తపల్లి క్రాస్ వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయండి

## జనసేన నాయకులు నాగరాజు

సోమందేపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని స్థానిక కొత్తపల్లి క్రాస్ వద్ద 4 పైపుల నుండి రాను పోను వాహనాలు తిరుగుతుంటాయని అందులో భాగంగానే సమీప ప్రాంతంలో పాఠశాలలు ఉండడం విద్యార్థులు స్కూల్ ప్రారంభ సమయం సాయంత్రం విరామ సమయంలో విద్యార్థులు రాకపోకలు జరుగుతున్నాయని రద్దీగా కొత్తపల్లి క్రాస్లో వాహనాలు స్పీడ్గా తిరుగుతుండడంతో ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్నాయని అందుకోసం సంబంధిత అధికారులు వెంటనే ఏర్పాటు చేయాలని జనసేన మండల నాయకులు రంగేపల్లి నాగరాజు సందర్భంగా డిమాండ్ చేశారు వీటిపై కాలయాపన చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని లేకుంటే ఇక్కడ జరిగే ప్రమాదాలకు సంబంధిత అధికారులే బాధ్యులవుతారని హెచ్చరించారు ప్రాణ నష్టం జరగకుండానే ముందస్తుగా చర్యలు తీసుకుంటే అందరికీ మంచి జరుగుతుందని ఈ సందర్భంగా తమ అభిప్రాయాన్ని ప్రభాత వార్తతో తెలియజేసుకున్నారు.

# ఉరవకొండ ఎస్బీఐలో ఉచిత వైద్య శిబిరం

## - కస్టమర్ రిలేషన్ ప్రోగ్రాంలో భాగంగా నిర్వహణ

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు, సిబ్బంది

ఉరవకొండ పట్టణంలోని భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) మెయిన్ బ్రాంచిలో శుక్రవారం కస్టమర్ రిలేషన్ ప్రోగ్రాంలో భాగంగా అనంతపురానికి చెందిన కిమ్స్ సవేరా ఆసుపత్రి ద్వారా ఉచిత వైద్య శిబిరం జరిగింది. కిమ్స్ సవేరా ఆసుపత్రికి చెందిన వైద్యుడు డాక్టర్ రమేష్ బృందం దాదాపు 100 బ్యాంకు వినియోగదారులకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ బ్యాంకు వినియోగదారులతో సత్సంబంధాలు కలిగి ఉండటం కోసం వారి ఆరోగ్య పరిరక్షణకై ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ రీజినల్ ఆఫీస్ చీఫ్ మేనేజర్ వేణుగోపాల్, స్థానిక మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ సుధాకర్ సిబ్బంది పాల్గొన్నారు.

# దుర్గాభవాని ఆలయంలో ప్రత్యేక పూజలు

## - మార్గశిర తొలి శుక్రవారం కావడంతో భక్తుల సందడి



ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త

పట్టణంలోని దుర్గాభవాని ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం మార్గశిర మాసం పాడ్యమి తొలి శుక్రవారం ప్రత్యేక పూజలు కొనసాగాయి. ఉదయం అమ్మవారి మూలవిరాట్కు అభిషేకాలు అనంతరం విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అర్చనలు చేయించారు. మహిళలు అమ్మవారికి ఒడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకుకోగా భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలు అందించింది.

# పీఎంఏవై-జీ సర్వేలో పక్కా ఇళ్ల కోసం పేర్లు నమోదు చేసుకోండి

## - ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, గృహనిర్మాణశాఖ ఏఈ కె.అశ్వర్థనారాయణ

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త

గ్రామీణ పేద కుటుంబాలకు పక్కా ఇళ్లు అందించేందుకుగాను ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ పథకంలో భాగంగా ఇంటి స్థలం ఉన్నవారు, లేనివారు తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి బి.వి.రవిప్రసాద్, గృహనిర్మాణశాఖ మండల అసిస్టెంట్ ఇంజనీర్ కె.ఆశ్వర్థనారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. ప్రభుత్వం పేర్కొన్న వివరాల ప్రకారం లబ్దిదారుల ఎంపిక సంపూర్ణంగా సర్వే డేటా, ఆర్థికస్థాయి, వాస్తవ నివాస పరిస్థితులు, సామాజికవర్గం వంటి అంశాల ఆధారంగా జరుగుతుందన్నారు. కనుక ఏ కుటుంబం స్వతంత్ర ంగా నిర్ణయించుకొని సర్వే నుంచి తప్పుకోవద్దని సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, హౌసింగ్ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి డోర్ టు డోర్ సర్వే నిర్వహిస్తున్నారన్నారు. సర్వేలో ఇంటి స్థలం ఉన్నవారి వివరాలు భూమి డాక్యుమెంట్లు, ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి పరిస్థితి, కుటుంబ ఆదాయం వంటి వివరాలు నమోదు చేయబడుతాయన్నారు. ఇంటి స్థలంలేని కుటుంబాలకు అవసరమైన సహాయం, భూమి కేటాయింపు, హౌసింగ్ అర్హతలు తర్వాతి దశల్లో పరిశీలించబడుతాయన్నారు. ప్రతి కుటుంబం ప్రభుత్వ సర్వేలో పాల్గొని సరైన వివరాలు అందించడమే ద్వారా పథకం అమలుకు వేగవంతం చేయడానికి వీలుంటుందన్నారు. సర్వే గడువు త్వరలో ముగుస్తుందని అర్హత కల్గిన కుటుంబం ఈనెల 28వ తేదీలోగా సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లను సంప్రదించి వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఈ కోరారు.

# డీహెచ్ 256 వేరుశెనగ ప్రయోగాత్మక సాగు సక్సెస్

## - బూదగవిలో 1.5 ఎకరాల్లో సాగుచేసి మంచి దిగుబడి సాధించిన రైతు - పంట కోతను పరిశీలించిన జేకేఎస్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్

ఉరవకొండ, నవంబర్ 21 ప్రభాతవార్త



చెట్టుకు కాసిన కాయలను చూపుతున్న రైతు దంపతులు రఘు, అంజిక, జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ తదితరులు



వేరుశెనగ చెట్టుకు విరగకాసిన కాయలు

ఉరవకొండ మండల పరిధిలోని బూదగవి గ్రామానికి చెందిన చిన్నకారు రైతు తన 1.5 ఎకరాల భూమిలో డీహెచ్ 256 రకం వేరుశెనగ రకం సాగుచేసి మంచి దిగుబడి సాధించాడు. ధార్వాడలోని ఆరిజిన్ వ్యవసాయ విశ్వ విద్యాలయం (యుఏఎస్)చే అభివృద్ధి చేయబడిన ఈ రకంను సాగుచేసి మంచి నాణ్యతతో కూడిన 60 నుండి 70 బస్తాల దిగుబడి సాధించి అందరి మన్ననలు పొందుతున్నాడు. శుక్రవారం పంట కోత ప్రారంభంకాగా జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేష్ పరిశీలించారు. విపరీతమైన వర్షాలు కురిసినప్పటికీ పంట దెబ్బతినలేదని తెగుళ్లు, పురుగులను తట్టుకొని బాగా ఎదిగిందన్నారు. డీహెచ్ 256 రకం వేరుశెనగ పంట కాలం 110 నుంచి 115 రోజులుకాగా ఖరీఫ్ సీజన్లో సాగుకు అనుకూలమన్నారు. ఈ సందర్భంగా రైతును ఆయన అభినందించారు.

# నియోజకవర్గంలో అనుబంధ కమిటీల పదవుల జాతర

అగళి, నవంబర్ 21 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో 17 అనుబంధ కమిటీలు వారి పేర్లను తెలుగుదేశం పార్టీ అధిష్టానంతోపాటు మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ ఎంఎస్.రాజు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి పేర్లను ప్రకటించారు. తెలుగుదేశం అనుబంధ కమిటీల్లో వివిధ పదవులు పొందిన అగళి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులకు జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ తిప్పేస్వామి, ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. మడకశిర నియోజకవర్గం తెలుగు యువత ప్రధాన కార్యదర్శిగా రవికుమార్ కరిదాసనపల్లి, మడకశిర నియోజకవర్గం కల్చరల్ సెల్ అధ్యక్షులుగా రాజన్న గాయత్రి కాలనీ, మడకశిర నియోజకవర్గ వికలాంగుల ప్రధాన కార్యదర్శి దాబా రంగ దాసే గౌడనహల్లి, మడకశిర నియోజకవర్గ రైతు సంఘం ప్రధాన కార్యదర్శిగా మల్లికార్జున కోడిపల్లిని నియమిస్తూ అదిష్టానం పేర్లను విడుదల చేసింది. వివిధ పదవులకు ఎంపికవ్వడం పట్ల నాయకులు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, డీలర్ రాజన్న, కరియన్న, ఏటిఎం కరియన్న, బసవరాజు, చిగనాగప్ప, షాకతలి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# ఎస్సీ సెల్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

రొళ్ల నవంబర్ 21 ప్రభాతవార్త:



కేక్ తినిపిస్తున్న రాష్ట్ర కన్వీనర్ పాండురంగప్ప

మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి జన్మదిన వేడుకలను స్థానిక టిడిపి శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని సహకార సంఘ్నా కార్యాలయావరణంలో జరుపుకున్నారు. ఈసందర్భంగా పార్టీశ్రేణుల నడుమ కేక్కట్చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఒకరికొకరు తినిపించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుంచిట్టిగ వక్కలిగా సాధికార సమితి కన్వీనర్ పాండురంగప్ప, ఏపి ఐఐసి డైరెక్టర్ రామకృష్ణ, మీసేవ వెంకటేష్, డీలర్ నాగరాజ్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, నాగేంద్ర, తదితరస్థానికులు పాల్గొన్నారు.

# రేపు నెమలివరంలో వీరనాగమ్మ స్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రతిష్టకు సిద్ధం చేసిన వీరనాగమ్మ స్వామి విగ్రహం

కనగానపల్లి నవంబర్ 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని నెమలివరం గ్రామంలో రేపు ఆదివారం నూతనంగా వెలిసిన వీరనాగమ్మ స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట ఉదయం 3:30 నుండి 5:40 నిమిషాల్లోపు జరుగునని గ్రామ పెద్దలు తెలిపారు. అలాగే నేడు శనివారం పుణ్యావాచనం, నవగ్రహ పూజ, శాంతిహోమం, ధ్వజ స్తంభం శిఖా, అమ్మవారికి అభిషేకం, మొదలైన కార్యక్రమాలు జరగనున్నాయని అలాగే అన్నదాన కార్యక్రమం ను పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందాలని గ్రామ పెద్దలు తెలిపారు.

# నేటి నుంచి ఉపాధి హామీ పథకం పై గ్రామ సభల నిర్వహణ...!



సమావేశంలో మాట్లాడుతున్న మండల అధికారులు

ధర్మవరం రూరల్ నవంబర్21 ప్రభాతవార్త:

మండల పరిధిలోని నేటినుంచి ఉపాధి హామీపథకంపై గ్రామ పంచాయతీల వారీగా గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సాయి మనోహర్, ఏపీవో సుధాకర్ తెలియజేశారు ఈ సందర్భంగా మండలం కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఈ ఆర్థిక సంవత్సరంకు చేపట్టబోయే పనులకు సంబంధించి ఆమోదం కోసం నేడు గ్రామ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం నిధులతో వివిధ శాఖల ద్వారా చేపట్టనున్న పనులపై చర్చించనున్నట్లు తెలిపారు నేడు చేపట్టబోయే గ్రామ సభకు స్థానిక అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని కోరారు. అలాగే జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు హాజరై ఈ కేవైసీ చేయించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

# "పది" ఉర్దూ విద్యార్థులకు స్టడీమెటీరియల్స్ అందజేత

## డివైఈవో జాన్ రెడ్డప్ప చేతుల మీదుగా విద్యార్థులకు అందజేత



డిప్యూటీ డిఇఓ చేతుల మీదుగా మెటీరియల్ అందజేస్తున్న దృశ్యం.

గోరంట్ల నవంబర్ 21 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల లో.. శుక్రవారం ఖిమైనారిటి సెంటర్ ఫర్ ఎడుకేషనల్ డెవలప్మెంట్ సి ఈ డి ఎం ఏపి



మెటీరియల్ అందుకున్న విద్యార్థులు

పంపిణి చేసిన 10 వతరగతి ఉర్దూ మీడియం స్టనిమెటీరియల్ ను పెనుకొంటే ఉపవిద్యాశాఖిదికారి శ్రీ జాన్ రెడ్డప్ప చేతా విద్యార్థులను అందించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఈవో మాట్లాడు సంబంధిత స్టేడీమెటీరియల్ బహుళ ప్రయోజన కరంగా ఉంటుంద దిన్ని ఉపయోగించుకని మంచి రెంకులతో పాస్ కావాలన్నారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రదానిప్రాద్యాయురాలు శ్రీమతి పద్మావతి అధ్యక్షత వహించిరి .కార్యక్రమ నిర్వహ కులు ఫైరోజ్ అహ్మద్ , ఉపాధ్యాయులు. ప్రతిఖా భారతి, , మసివుల్లా, మహబూబ్ బాషాఆరిఫ్ అలి, రుబీనా యాకూబ్, అల్లా బికష్, పీ డి. రవీంద్రనాయక్ పాల్గొన్నరు.

# మడకశిర బీసీ సెల్ అధ్యక్షుడిగా అమరాపురం మారుతి ప్రసాద్

అమరాపురం నవంబర్ 21 ప్రభాతవార్త



సన్మానం చేస్తున్న దృశ్యం

మడకశిర నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడిగా ఎన్నికైన అమరాపురం మండలం పిఎస్ ప్రసాద్ ఎంపిక కావడం పట్ల స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానం చేశారు. అదేవిధంగా మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన సుజాతమ్మకి, ఎస్టి అధ్యక్షునిగా సిద్దేశ్వరని, లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఎంపికైన కృష్ణమూర్తి తదితరులను శుక్రవారం మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, అమరాపురం మండల సింగల్ విండో ప్రెసిడెంట్ ఎన్ గణేష్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి ,మండలప్రధాన కార్యదర్శి నాగరాజు, డైరెక్టర్ దాదాపీర్, డీలర్ సంఘం అధ్యక్షులు తిప్పేస్వామి హనుమంతరాయ, తమ్మడేపల్లి హనుమంతరాయ తదితరులు శుభాకాంక్షలు తెలుపుతు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను పొందాలని పేర్కొన్నారు.

# మాల్యం అంగన్వాడి సెంటర్లు తనిఖీ

కనేకల్లు నవంబర్ 21 ప్రభాతవార్త



అంగనవాడి సెంటర్లను తనిఖీ నిర్వహించిన సూపర్వైజర్

మండల పరిధిలోని మాల్యం గ్రామం మాల్యంలో 1. 2. 3 అంగనవాడి సెంటర్ల ను అంగన్వాడి సూపర్వైజర్ ఈశ్వరమ్మ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ సమయ వేళలు పాటించాలని పిల్లల వచ్చిన రిజిస్టరు స్టాక్ రిజిస్టర్ సక్రమంగా నమోదు చేయాలని అంగన్వాడి సిబ్బందికి సూచించారు. అలాగే ఇకమీదట ఏవైనా పొరపాటు జరిగిన సక్రమంగా వేళలకు సెంటర్లు ఓపెన్ చేయకపోయినా పై అధికారులకి వారిపై ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. సక్రమంగా సెంటర్లో తీనందుకు మేము ఇచ్చినట్లు సూపర్వైజర్ ఈశ్వరమ్మ తెలిపారు.

